## మూడు రిజర్వాయర్లతో లక్ష ఎకరాలకు సాగునీరు

### జలవనరులశాఖ ఈఈ సురేంద్రరెడ్డి



మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :

నిర్మాణ దశలో ఉన్న మూడు రిజర్వాయర్ల ప్రాజెక్టులతో లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందించడం జరుగుతుం దని జలవనరులశాఖ ఈఈ టి.సురేంద్ర రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా లోని తంబళ్ళపల్లె నియోజకవర్గం కురబల కోట మండలం వద్ద ముదివేడు రిజర్వా యర్, చిత్తూరు జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గంలో నేతికుంటపల్లె, ఆవులపల్లె దగ్గర రూ.2144కోట్లతో రిజర్వా యర్ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ ఏడాది చివరిలోపల ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నేతిగుంటపల్లె రిజర్వాయర్ 85 శాతం వరకు పనులు పూర్తి అయ్యాయన్నారు. ముదివేడు రిజర్వాయర్ 35శాతం వరకు పనులు జరిగా యన్నారు. ఈ మూడు ప్రాజెక్టుల వల్ల రెండు జిల్లాల్లో రైతులకు సాగునీటితో పాటు తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. దీంతో పాటు తంబళ్ళపల్లె నియోజకవర్గంలో మరో ఐదు ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. చింతలరేవుపల్లె రిజర్వాయర్‌కు కూడా రూ.60 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. మదనపల్లె పట్టణంలో బాహుదా, బుగ్గకాలువ మార్గాల్లో బ్రిడ్జిల నిర్మాణానికి రూ.7కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో నీరు చెట్టు కింద చేసిన పనులకు రూ.20కోట్ల వరకు పెండింగ్ బిల్లులు ఉన్నాయన్నారు.

## ఘనంగా చౌడేశ్వరీ దేవి జ్యోతి ఉత్సవాలు

మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :



పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలో వెలసియున్న శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయం లో బుధవారం జ్యోతి ఉత్స వాలు వైభవంగా జరిగాయి. ఉత్సవాలు పురష్క రించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. నీరుగట్టువారిపల్లె, కదిరిరోడ్డు, బైపాస్‌రోడ్డు, గొల్లపల్లె రోడ్డు ఉత్స వాల వల్ల రద్దీగా ఏర్పడ్డాయి. భక్తుల దైవదర్శనం నిమిత్తం ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. మహిళలు అమ్మవారికి దీలు బోణాలు సమర్పించారు. అమ్మవారిని అర్చకులు సేతుస్వామి ప్రత్యేక అలంకరణలో అలం కరించి భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు. తొగటవీర క్షత్రియులు జ్యోతులను తయారుచేసి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని ప్రత్యేక వాహనంలో పురవీదుల్లో ఊరేగించారు. ఆలయకమిటీ ఛైర్మెన్ ఉప్పు రామచంద్ర, బండి నాగరాజు, ప్రభాకర్, లోకేష్, రమణ తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆలయాల్లో పంచాంగ శ్రవణం

### పట్టణంలో ఉగాదికి ప్రత్యేక పూజలు



మదనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :

శ్రీ శోభాకృతన సంవత్సరం పురష్కరించుకొని పట్టణంలో బుధవారం ఆలయాల్లో పంచాంగశ్రవణం నిర్వహించారు. ఉగాదికి ఆలయాల్లో ప్రత్యేక పూజ లు చేపట్టారు. స్థానిక కోటవీధిలోని షిర్డిసాయిబాబ ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సాయిచక్రవర్తి స్వామి పంచాంగ శ్రవణం భక్తులకు వినిపించారు. ఏఏ రాశుల వారికి నూతన ఏడాది రాశిఫలితాలను తెలియజేశారు. ఈ ఏడాది అధిపతి బుధుడు కావడంతో పంటలు బాగా పండుతాయని సకాలంలో వర్షాలు పడి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు. ఉగాది పండగను పురష్కరించుకొని ఇండ్లల్లో పిండివంటకాలు చేశారు. ఉగాదిపచ్చడి చేసి అందరికి పంచిపెట్టారు. పితృదేవతలకు నూతన బట్టలు పెట్టి పూజలు చేశారు. శ్రీవారి నగర్‌లోని శ్రీ అభయ లక్ష్మీనరసింహాస్వామి ఆలయం, గోవర్ధనగిరి శ్రీక్రిష్ణ ఆలయంలో ఉగాది పూజలు వైభవంగా జరిగాయి.

## చెట్టు నీడే..బస్టాప్



కురబలకోట, మార్చి 22 ప్రభాతవార్త

మండలంలో దినదినాభివృద్ధి చెందుతున్న అంగళ్ళులో ప్రయాణీకులకు వేచిఉండుటకు తగినంత బస్సు షెల్టర్ లేనందున అసౌకర్యానికి గురవుతున్నారు. ముంబై-చెన్నై, తిరుపతి, కడప, మార్గాల ద్వారా నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు ఇక్కడ నుండి రాకపోకలు సాగిస్తున్నారు. అంగళ్ళు పోలీస్ ఓపి వద్ద బస్టాప్‌ను ఏర్పాటు చేశారు. అయితే ప్రయాణీకులు వేచి ఉండేందుకు చిన్నపాటి షెల్టర్‌ను ఏర్పాటు చేసినా సౌకర్యవంతంగా లేదు. దీంతో ఎండ, వాన, గాలికి ప్రయాణీకులు ఇబ్బందులకు గురవుతున్నారు. పిల్లలు, వృద్ధుల బాధలు వర్ణణాతీతంగా ఉంది. చింతచెట్టు నీడనా ఉదయంపూట కొంతసమయం వరకు తలదాచుకొంటున్నారు. రోడ్డుపక్కనే నిలుచుకొని బస్సు వచ్చేంతవరకు వేచి ఉండల్సి వస్తోంది. ఒకొక్కసారి గంటల తరబడి ఉండాల్సి వస్తోంది. అధికా రులు తగు చర్యలు తీసుకొని షెల్టర్‌ను అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

## ఘనంగా కొండ గంగమ్మ తిరునాళ్ల

పెండ్లిమర్రి, మార్చి 22, ప్రభాతవార్త:



మండలంలోని నందిమండలంలో వెలసిన కొండగంగమ్మ తిరునాళ్ల బుధవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా వివిద జిల్లాల నఉుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాపల్లి మల్లికార్జునరెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి, చావలి శివ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం బండలాగుడు పోటీలు ఆలయ సమీపంలో నిర్వహించి గెలుపొందిన ఎద్దుల యజమానులకు నగదు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## నిమ్మనపల్లెలోని ఆలయాల్లో పంచాంగ శ్రవణం

నిమ్మనపల్లె, మార్చి 22 ప్రభాతవార్త :

శ్రీ శోభాకృతన సంవత్సరం పురష్కరించుకొని నిమ్మనపల్లె మండలంలో బుధవారం పలు ఆలయాల్లో పంచాంగశ్రవణం నిర్వహించారు. ఉగాదికి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. స్థానిక రామాలయం, వెంకటరమణస్వామి, ఆంజినేయ, సాయిబాబ ఆలయంలో ఆలయ అర్చకులు పంచాంగ శ్రవణం భక్తులకు వినిపించారు. ఏయే రాశుల వారికి నూతన ఏడాది రాశిఫలితాలను తెలియజేశారు. ఉగాది పండగను పురష్కరించుకొని ఇండ్లల్లో పిండివంటకాలు చేశారు. ఉగాదిపచ్చడి చేసి అందరికి పంచిపెట్టారు.

## శివపార్వతుల కల్యాణ మహోత్సవం

సిద్దవటం, మార్చి 22, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన సిద్దవటం పోలీసు క్వార్టర్స్ ఆవరణలో శ్రీనిత్య పూజయ్య స్వామి ఆలయం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి శివ పార్వతుల కల్యాణ మహోత్స వం ఘనంగా జరిగింది. ప్రధాన అర్చకులు రంగసుద్రం సుబ్ర మణ్యం శర్మ అర్చకులు ప్రదీప్ శర్మ, క్రిష్ణ చైతన్య శర్మ ముందుగా గణపతి పూజ, పుణ్యామా వచనం, సహస్ర నామ కుంకుమార్చన, కంకణాధారణ, యజ్ఞోపధారణ, జిలకర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, మహానివేదన, మంగళ హారతి వంటివి నిర్వహించి కల్యాణ మహోత్స వాన్ని నిర్వహించారు. సిద్దవటం వైఎస్ఆర్‌సీపీ మండల ఇన్‌ఛార్జి మేడా మధుసూదన్‌రెడ్డి, నిత్య పూజస్వామి ఆలయం ఛైర్మన్ కొండారెడ్డి, ఈవో మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, కె.వి.స్బుయ్య, సచివాలయ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఆలం చైతన్య, ప్రసాద్‌రెడ్డి, సయ్యద్ హిదయతుల్లా, కుప్పం సుబ్బారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు జలమే జీవనాధారం

కురబలకోట, మార్చి 22 ప్రభాతవార్త :



ప్రపంచ మానవాళికి జలమే ఆధారమని మిట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్ అన్నారు. బుధవారం మిట్స్ కళాశాలలో ప్రపంచ జలదినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్జజలాల ప్రాముఖ్యతను గురించి ప్రతి ఒక్కరూ దృష్టి సారించి అవగాహన పెంచుకోవాలని కోరారు. ప్రపంచంలోనే మంచినీరు దాదాపు భూగర్భజలాలేనని ప్రపంచంలోనే జనాబాకు 2.2మిలియన్ల మందికి సురక్షతమైన నీరు అందుబాటులో లేదని ఐక్యరాజ్య సమితి అంచనా వేసినట్లు తెలిపారు. 2030కి ప్రతి ఒక్కరికి శుద్ధమైన తాగునీరు అందించేందుకు లక్ష్యంగా పెట్టుకొందని ఆయన తెలిపారు. జల వనరులు పుష్కలంగా ఉంటేనే పరిశ్రమలు, కొనసాగించడానికి ఆస్కారం ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేష్, కెమిస్ట్రీ విభాగాదిపతి డాక్టర్ బాలాజి, రామానుజన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవీక్లబ్‌చే పంచాంగ శ్రమణం



మదనపల్లెక్రైం, మార్చి 22 ప్రభాతవార్త :

శ్రీ శోభాకృతన సంవత్స రం పురష్కరించుకొని పట్టణంలో బుధవారం రామాలయంలో పంచాంగశ్రవణం నిర్వహించారు. ఉగాదికి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు.శ్రీ వాసవి క్లబ్, వనితాక్లబ్ ఆద్వర్యంలో పూజలు చేసి పంచాగం శ్రవణం చేశారు. ఈ పంచాగశ్రవణంలో పాల్గొన్న భక్తులు నూతన సంవత్సర పంచాగం బుక్కులను పంపిణీ చేవారు. ఈకార్యక్రమానికి ఐఈసి అధికారి కెఎస్. క్రిష్ణమూర్తి జిల్లా గవర్నర్ వి.వెంకటేష్‌బాబు, జిల్లా క్యాబినేట్ ట్రెజరర్ ఏ వి. శివప్రసాద్, జిల్లా అధికారులు, వాసవి, వనితా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకవీర గంగమ్మ జాతర

ఓబులవారిపల్లె, మార్చి 22, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె పంచాయతీలోని జిల్లెల్లమడగ ఒడ్డిపల్లె వద్ద కొలువు దీరిన ఏకవీర గంగమ్మ జాతర ఉగాది పండగను పురస్కరించుకొని బుధవారం అమ్మవారు కొలువుదీరి పురవీధుల్లో ఊరేగించారు. అమ్మవారిని బుధవారం రాత్రి నుంచి గురురాత్రి వరకు పంచాయతీలోని అన్ని గ్రామాల్లో ఊరేగించడం ఆనవాయితీ. ఈ జాతర చుట్టు పక్కల గ్రామాల నుంచే ఇతర జిల్లాల నుంచి వచ్చి అమ్మవారికి మొక్కులు సమర్పించుకొని పూజలు చేస్తారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం ఏకవీర గంగమ్మ అనే నానుడు. అయితే మండలంలో అన్ని పండగలలో కల్లా ఉగాదికి ఏకవీర గంగమ్మ జాతరను అత్యంత వైభవంగా, కనుల పండుగగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అంతే కాకుండా ముక్కవారిపల్లె పంచాయతీలోని ఉప్పలపాటి గంగమ్మ జాతర వైభవంగా నిర్వహిస్తారు. ఉగాదికి భక్తులు గంగమ్మ గుడులకు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## కవులు, కళాకారులను గౌరవించడం సంతోషం

### కొనిరెడ్డి ఫౌండేషన్ అధినేత శివచంద్రారెడ్డి

ప్రొద్దుటూరు మార్చి 21, ప్రభాతవార్త



జిల్లాలోని కవులను కళాకారులను గౌరవించి సత్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని కొనిరెడ్డి ఫౌండేషన్ అధినేత కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పేర్కొన్నారు బుధవారం శోభకృత్ ఉగాది నామ సంవత్సర సందర్భంగా జిల్లాలోని కవులను కళాకారులను కొని రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలతో ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గత 14 నెలల క్రితంలో స్థాపించిన కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందులో భాగంగా 10 రూపాయలకే భోజనము ప్రతి సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా కవులను కళాకారులను గౌరవిస్తూ సత్కరించడం వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రాజేశ్వర్ రెడ్డి గోపాలకృష్ణ డాక్టర్ వైవి రామ ముని రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కోనీ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధినేత కోటిరెడ్డి శివచంద్రారెడ్డి తెలుగు భాష కాపాడేందుకు కళాకారులను గౌరవిస్తూ సత్కరించడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు అనంతరం సుమారు 46 మంది కవులు తమ కవితా సంపుటిలను ఆహుతలకు వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏపి ప్రభుత్వ తెలుగు భాషాభివృద్ధి సభ్యులు తవ్వా వెంకటయ్య , ప్రముఖ కవులు నరాల రామారెడ్డి ఏసీ దస్తగిరి చదువుల బాబు నల్లంశెట్టి, పురస్కార గ్రహీతలు పాల్గొన్నారు.

## ఉగాది సందర్భంగా అభాగ్యులకు అన్నదానం

### - వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య

బద్వేలు రూరల్, మార్చి 22 ప్రభాతవార్త :

తెలుగు సంవత్సరాది ఉగాది పురస్కరించుకొని అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బిడ్డలు ఉండి కూడా అనాధలుగా మారుతున్న తల్లిదండ్రులకు ఒక పూట అన్నం పెట్టడం గర్వించదగ్గ విషయం అని, ఎంతో మంది అనాధలు, అభాగ్యులకు ఆశ్రమాలలో ఆశ్రయం పొందుతున్నారని, ఇటువంటి వారికి ప్రతి ఒక్కరూ దయా హృదయంతో ఎంతో కొంత సహాయం చేస్తే వారి ఆకలి తీర్చినవారవుతామని, ప్రతి ఒక్కరూ దయా హృదయంతో ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## పోలీసుల సేవలు అభినందనీయం

### 16వ ఇన్‌ఛార్జ్ నిమ్మకాయల గురివిరెడ్డి

బద్వేలు అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త :



సీఐ వెంకటేశ్వర్లుకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన నిమ్మకాయల గురివిరెడ్డి, శేఖర్‌రెడ్డి.

బద్వేలు ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు ఎంతో అభినందనీయం అని 16వ వార్డు ఇన్‌ఛార్జ్ నిమ్మకాయల గురివిరెడ్డి, నిమ్మకాయల శేఖర్ రెడ్డి అన్నారు. శుభకృత్ నామ సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని బుధవారం అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు కత్తి వెంకటరమణ, శ్రీకాంత్‌లను మర్యాద పూర్వకంగా కలిసి స్వీట్ బాక్సు అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిమ్మకాయల గురివిరెడ్డి, శేఖర్‌రెడ్డి లు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ప్రజలకు ఎంతగానో సేవలందిస్తున్నారన్నారు. ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరిగినా తక్షణమే చట్ట పరమైన చర్యలు తీసుకుంటూ ప్రజలకు న్యాయం చేయడంలో ఎంతగానో కృషిచేస్తున్న పోలీసుల సేవలు సంతోషకరం అని వారు పోలీసుల సేవలను కొనియాడారు.

# రామసముద్రంలో కొంగల కోలాహలం

### చెరువులు, కుంటల్లో సందడే...సందడి - ఇవి బయట ప్రాంతాల నుంచి వలస వచ్చినవే...









రామసముద్రం, మార్చి 22 ప్రభాతవార్త :

కొంగలు రామసముద్రం పరిసరాల్లో కనువిందు చేస్తున్నాయి. వందల సంఖ్యలో ఇవి గగనతలంలో తిరుగుతూ ఆనందపరుస్తున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిసర ప్రాంతాల్లో రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు, వంకలు, వాగుల్లో కొంగలు వాలుతూ వాటికి కావాల్సి న ఆహారంను తీసుకొంటూన్నాయి. ఇవన్నీ బయట ప్రాంతల నుంచి వలస వచ్చినవే. పగలు పల్లెల్లోని చెరువులు, కుంటలు, వరిపొలాల్లో తిరుగుతూ కనువిందుచేస్తున్నాయి. రాత్రి కాగానే సమీపంలోని చింత, మామిడి, తుమ్మ వంటి చెట్లపై వాలుతూ కాలం గుడపుతున్నాయి. ఇవి ఆకాశంపైన తిరుగుతుంటే కొత్త అనుభూతిని ఇస్తున్నాయి. పగలు ఆహారం కోసం పల్లె ప్రాంతాలకు వెలుతాయి. అక్కడ నుండి సాయంత్రం కాగానే రామసముద్రం, చెంబకూరు పరిసర చెట్లపై వాలుతాయి. ఉదయం 6గంటల నుండి 7గంటల వరకు ఈ కొంగలు బొమ్మనచెరువు, పెంచుపాడు,మాలేపాడు వంటి అటవీ పరిసర ప్రాంతాలకు సమీపాన ఉన్న చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు, పొలాల్లో తిరుగుతూ ఉంటాయి. అక్కడున్న ఆహారాన్ని తీసుకొంటాయి. ఇలా పగలంతా కావాల్సి న ఆహారాన్ని తీసుకొని మద్యాహ్నం వేళల్లో అక్కడున్న చెట్లపై కూర్చొని ఉంటాయి. సాయంత్రం 6గంటలు కాగానే తిరిగి ఇవి రామసముద్రం పరిసరాల్లోకి చేరుతాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో ఇవి వెళ్ళి తిరిగి వస్తుంటే చిన్నపిల్లలు, విద్యార్థులు ఆసక్తిగా చూస్తున్నారు. రెండు సమయాల్లోనూ కనీసం గంటకుపైగా వస్తూ పోతూ ఉంటాయి. తెల్లటి రంగులో ఉండే ఇవి గగన తలంలో తిరుగుతుంటే ప్రత్యేకతగా ఉంటుంది. నీళ్ళు ఉన్న చోటు, పొలాల్లనూ, పంటలున్న స్థలాల్లోనూ ఇవి సంచరిస్తుంటాయి. స్థానికులు వీటిని వేటాడుకుండా ఉంటున్నారు. సాయంత్రం కాగానే చెట్లపైన, ముళ్ళ పొదలపై ఉండి తెల్లదనాన్ని సంతరించుకొంటుంది. . నెల్లూరు జిల్లా పులికాట్ సరస్సు, కొల్లేటి సరుస్సులో ఏ విధంగా అయితే విదేశీ పక్షులు ఆ ప్రాంతా వాసులను కనువిందు చేస్తున్నాయో రామసముద్రం ప్రజలను ఈ తెల్లటి కొంగలు ఆహ్లాద పరుస్తున్నాయి. వివిధ రకాలైన పక్షులు కనుమరుగు అవుతున్నాయి. విరివిగా ఉండే వీటి సంతతిని కాపాడాల్సి ఉంది. ఇవి ఉన్నచోట మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది. రాను రాను పక్షి సంపద కనుమరుగు అవుతున్న దశలో పరిసరాల్లో విరివిగా ఉండే కొంగల జాతిని పరిరక్షించాల్సి ఉంది.

## వీరభద్ర స్వామి ఉగాది గ్రామోత్సవం

రాయచోటి రూరల్, మార్చి 22, ప్రభాతవార్త





శ్రీభద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవస్థానంలో బుధవారం ఉగాది పండగ సందర్భంగా స్వామి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను అత్యంత సుందరంగా అలంకరించి గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈఓ డీవీ రమణారెడ్డిల ఆధ్వర్యంలో అర్చకులు కమిటీ సభ్యులు ఊరేగింపును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## వాహనాల బహిరంగ వేలం ద్వారా

### ప్రభుత్వానికి రూ.3లక్షలు ఆదాయం

పెండ్లిమర్రి, మార్చి 22, ప్రభాతవార్త: కడప జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ బి.వి.వెంకట శివారెడ్డి మరియు కడప రూరల్ సీఐ అశోక్‌రెడ్డి పర్యవేక్షణలో పెండ్లిమర్రి పోలీసు వారిచే గతంలో స్వాధీనపరచుకోబడిన, ఎవరిచే క్లెయిమ్ చేయబడిన 5 మోటారు సైకిళ్ల పెండ్లిమర్రి మండల ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్ ఉదయ్‌భాస్కర్ రాజు ఉత్తర్వులు ఇచ్చినందున బుధవారం ఉదయం 11 గంటలకు పెండ్లిమర్రి పోలీసు స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుగంధర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, సాయిరెడ్డి, సుబ్బారెడ్డి, శివశంకర్‌రెడ్డి పై తెలిపిన 5 మోటారు సైకిళ్ల ఎక్కువ మొత్తంకు పాడి దక్కించుకున్నారు. వవీరికి సదరు మోటారు సైకిళ్ల స్వాధీనం చేసుకున్నారు. ఈ వేలం పాట ద్వారా ప్రభుత్వానికి రూ.3,01,726 నగదు ఆదాయం వచ్చింది. ఈ నగదును ట్రెజరీ నందు చెల్లించడం జరుగుతుందని పెండ్లిమర్రి ఎస్సై రాజరాజేశ్వరరెడ్డి తెలిపారు.

## వైభవంగా ఉగాది సంబరాలు

దువ్వూరు, మార్చి 22, ప్రభాతవార్త:





మండల కేంద్రమైన దువ్వూరులోను, చుట్టుపక్కల గ్రామాల్లోనూ బుధవారం ఉగాది సంబరాలను వైభవంగా నిర్వహించారు. దువ్వూరులోని పెద్దమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అన్న దాన సౌకర్యం కల్పించారు. ఉత్స వాల సందర్భంగా బండలాగుడు పోటీలను నిర్వహించగా 20 జతల ఎద్దులు పాల్గొన్నాయి. మొదటి బహుమతి డోన్ జిల్లా ఎద్దుల ప్రథమ స్థానం, దువ్వూరు మండలం పెద్దజొన్నవరం ఎద్దులు 2వ స్థానం, నంద్యాల జిల్లా పాపిలి మండలం ఎద్దులు 3వ స్థానాన్ని, కలసపాడు మండలం మామిళ్లపల్లెపల్లెకు చెందిన ఎద్దుల, 5వ స్థానాన్ని ఎర్రగుంట్ల ఎద్దులు గెలుపొందాయి. నిర్వాహకులు ఎద్దుల యజమానులకు నగదు బహుమతి ప్రదానం చేశారు. సాయంత్రం నిర్వహించిన కోలాటం ప్రదర్శన భక్తులను అల రిం చాయి. ఈ సందర్భంగా యువకులు వసంతాలు చల్లుకున్నారు. రైతులు కొత్తగా వ్యవసాయం చేసేందుకు గాను ఏరువాక చేపట్టేందుకు సిద్దమయ్యారు.

## సిద్దవటం కోటను సందర్శించిన కర్నూలు రేంజ్ డీఐజీ



సిద్దవటం, మార్చి 22, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన సిద్దవటం కోటను బుధవారం కర్నూలు రేంజ్ డీఐజీ సింథిల్‌కుమార్ కుటుంబ సమేతంగా విచ్చేసి కోటను సందర్శించారు. కోటలో ఉన్న పురాతన విశిష్టతను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం రాజు, సిద్దవటం ఎస్సై తులసీ నాగప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది ఉత్సవాలు

కడప కార్పొరేషన్, మార్చి 22, ప్రభాతవార్త:

జగత్తులో చైతన్యాన్ని నింపి మానవాళిలో నూతనాశయాలను అంకురింపజేసే శుభదినం ఉగాది అని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సహ ప్రాంత సేవా ప్రముఖ్ మనోహర్ అన్నారు. బుధవారం కడప సంఘ్ కార్యాలయంలో ఉగాది ఉత్స వాలను నిర్వహించారు. స్వయం సేవకులు ఆద్య సర్ సంఘ చాలక్ ప్రణామ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది చైత్రశుద్ధ పాఢ్యమి రోజు నుంచి అంటే ఉగాది రోజు నుంచి నూతన సంవత్స రం ప్రారంభ మవుతుందన్నారు. శిశిరలో ఆకులు రాల్చి సర్వస్వం కోల్పోయిన ప్రకృతికాంత నవ పల్లవాలతో చిగుర్చి పూల సోయగాలతో కనువిందులు చేస్తుందని తెలిపారు. ఉగాది పచ్చడి పండగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలిసిన ఉగాది పచ్చడి సంవత్స రం పొడవునా ఎదురయ్యే మంచి చెడులనఉ కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందన్నారు. సంఘంలో వ్యక్తి నిర్మాణం జరుగుతుందన్నారు. దేశ సేవలో స్వయం సేవకులు పాలు పంచుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మునగా శ్రీనివాస్‌కుమార్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ దేశానికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఉగాది పండగ విశిష్టతను వివరించారు. శ్రీన్యకా పరమేశ్వరి వైభవాన్ని గురించి తెలిపారు. కార్యక్రమంలో ప్రాంత ప్రచార ప్రముఖ్ సంజీవరెడ్డి, కార్యనిర్వాహకులు శ్రీనివాస్, స్వయం సేవకులు, పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

## అనాథాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

పులివెందుల, మార్చి 22, ప్రభాతవార్త :



పులివెందులలోని సహస్ర ప్రణామ్ అనాథ ఆశ్రమంలో బుధవారం పట్టణానికి చెందిన సాయికిషోర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని అనాథల మధ్య కేకు కట్‌చేసి వారికి పంచిపెట్టారు. మూడు పూటలా భోజనం ఏర్పాటు చేశారు.

## తిరునాళ్లకు విచ్చేసిన సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి రూరల్, మార్చి 22, ప్రభాతవార్త:



మండలంలోని పెమ్మాడపల్లి గ్రామం గరుగుపల్లెలో శ్రీఅభయాంజనేయ స్వామి తిరునాళ్ల 15వ వార్షికోత్స వం సందర్భంగా గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాయచోటి తెదేపా నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు విచ్చేసిన అభయాంజనేయస్వామి తిరునాళ్లలో దర్శించుకున్నారు. సందర్భంగా పెమ్మాడపల్లె గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు, యువకులు ప్రసాద్‌బాబుకు బ్యాండు మేళాలతో బాణాసంచాలు పేలుస్తూ ఘన స్వాగతం పలికి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించి గజమాల వేసి శాలువా కప్పి సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పెమ్మాడపల్లె గ్రామ సర్పంచ్ పల్లపు వాసు, మాజీ సర్పంచ్‌లు ఓర్సు వవాసు, బసయ్య, పెమ్మాడపల్లె తెదేపా గ్రామ అధ్యక్షులు ఓర్సు నాగేశ్వర, తెలుగుదేశం నాయకులు పల్లపు నాగేంద్రబాబు, పల్లపు ఆంజనేయులు, ఓర్సు ఆంజనేయులు, ఓర్సు విజయ్ కుమార్, కోటకొండ రవిశంకర్ పాల్గొన్నారు.

## నేటి నుండి మహాభారత యజ్ఞం

చిన్నమండెం, మార్చి 22ప్రభాతవార్త:



మండలంలోని కేశాపురం గ్రామం రెడ్డివారిపల్లి క్రాస్ వద్ద మదనపల్లి, రాయచోటి ప్రధాన రహదారి ప్రక్కన నేటి నుండి మహాభారత యజ్ఞం ప్రారంబం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉగాది రోజున పాండవుల విగ్రహాలను చిన్నమండెం పుర వీధులలో ఊరేగించారు. విగ్రహాలకు గ్రామస్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కుకొన్నారు. మార్చి 23 నుండి ఏప్రిల్ 9వరకు జరుగు మహాభారత యజ్ఞాన్ని భాగవాతరిణీని శ్రావణి హరికథ ద్వారా ప్రజలకు వివరించనున్నారు. పగలు హరికథ, రాత్రి సమయంలో నాటకం జరుగుతోంది. కావున ప్రజలు మహాభారత యజ్ఞంలో పాల్గొని ధరించాలని కోరారు.

## శిల్పారామంలో ఉగాది పంచాంగ శ్రవణం..

కడప కార్పొరేషన్, మార్చి 22, ప్రభాతవార్త:



శోభకృత్ నామసంవత్స రం ఉగాది పండగను పురస్కరించుకొని వేద పండితులు చక్రవర్తుల నాగాంజనేయశర్మ బుధవారం కడప శిల్పారామంలో పంచాంగ శ్రవణం చేశారు. కృతయుగం త్రేతా యుగం ద్వాపర యుగం కలియుగ లక్షణాలు గురించి శ్రోతలకు వివరించారు. శోభకృత్ నామ సంవత్స రంలో జరిగే విశేషాల గురించి వివరించారు. రాశుల గురించి తెలిపారు. అనంతరం శిల్పారామం పర్యవేక్షణ అధికారి పి.శివ ప్రసాద్ రెడ్డి నూతన సంవత్స ర తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. విష్ప మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో పల్లె, జానపద శాస్త్రీయ నృత్యాలను ప్రదర్శించారు.

## ఉగాది పంచాంగ శ్రవణమ్..

కడప కార్పొరేషన్, మార్చి 22, ప్రభాతవార్త:



శ్రీకోదండరామ స్వామి సన్నిధిలో ఉగాది పండగ పురస్కరించుకొని పంచాంగ శ్రవణం నిర్వ హించారు. ముందుగా దేవాలయ అర్చకులు స్వామి వారికి పూజలు నిర్వహించారు. భక్తులు దర్శించు కొని తరించారు. బుధవారం కడప హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీకోదండరామస్వామి దేవాలయంలో శోభకృత్ నామసంవత్స రం ఉగాది పండగను పురస్కరించుకొని వేద పండితులు చక్రవర్తుల నాగాంజనేయశర్మ పంచాంగ శ్రవణం చేశారు. శోభకృత్ నామసంవత్స రంలో జరిగే విశేషాల గురించి వివరించారు. రాశుల ఫలితాల గురించి తెలిపారు. ఏడాది జరిగే విశేషాల గురించి చక్కగా వివరించారు. కార్యక్రమంలో ఆలయ దర్మకర్త దేసు వెంకట రెడ్డి, కమిటీ సభ్యులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరంగా ఉగాది పంచాంగ శ్రవణం

కమలాపురం, మార్చి 22, ప్రభాతవార్త:



కమలాపురం మండలంలో పలు గ్రామాల్లోని దేవాలయాల్లో పంచాంగ శ్రవణాలు జరిగాయి. ఈ క్రమంలో చదిపిరాళ్ల గ్రామంలోని శ్రీఅగస్త్యేశ్వరాలయంలో బుధవారం తెలుగు నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. అందులో భాగంగా ఆలయ అర్చకులు రామకేశవ శర్మ పంచాంగ శ్రవణం చేస్తూ ఈ శోభకృత్ నామ సంవత్సరంలో సకాలంలో వర్షాలు ఉంటాయని, అకాల వర్షాలు ఉండవని, పశుపక్షాదుల సంపద పెరుగుతుందని, గోవులకు ఎటువంటి అనారోగ్యాలు ఉండవని అంతా శుభమే, శోభాయమానంగా ఉంటుందని అన్నారు. మరో పక్క అకాల వర్షాలు లేకపోవడంతో పంట నష్టం తక్కువగా ఉంటుందని ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని తమ ప్రవచనాలలో ప్రసంగించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులకు ఉగాది పచ్చడితో పాటు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, నిర్వాహకులు, గ్రామ ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

## ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా సిగ్గు రాలేదు

కడప వైద్యవిభాగం, మార్చి 22, ప్రభాతవార్త:



నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య జగన్ నియంత పాలన అనేది ప్రజాస్వామ్యంలో చాలా రోజులు నిలబడదు. రాజకీయాల్లో ప్రజలకు అబద్దాలు, మోసాలు, అక్రమాలు, అన్యాయాలు, భయబ్రాంతులు చేసి అధికారంలోకి వచ్చాం తరువాత మేము ఏది చేస్తే అదే శాసనం అని అనుకోవడం పొరపాటు. ప్రజలు అన్ని గమనిస్తుంటారు సమయం వచ్చినప్పుడు కర్రు కాల్చి వాత పెడతారన్నారు. ప్రజలు శాశ్వతంగా ఇంట్లోనే కూర్చోబెడతారని వైసీపీ నాయకులారా ఇది వాస్తవం చరిత్రలో మీలాంటివారు ఎందరో వచ్చారు మీలాగే నియంతాల ప్రవర్తించారు. వారి అడ్రస్ కూడా గల్లంతు చేసుకొని వెళ్లిపోయారు. ప్రజలు ఇచ్చిన తీర్పులో తప్పు ఒప్పులు ఉంటే సరి చేసుకోవాలి. కానీ మీలాగా గతం కన్నా మేము ఇంకా దాడులు చేస్తాం బెదిరిస్తాం భయబ్రాంతులు చేస్తామనే ధోరణిలో ఉన్నారు. ఇప్పుడు మీరు అధికారంలో ఉండగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇంత ఘోరంగా ఓడించినా మీకు బుద్ధి రావడం లేదు. చివరకు మీరు అసెంబ్లీలో మేము 151 మంది ఉన్నాం అనే అహంకారంతో అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యేల పైన దాడులు చేస్తున్నారు. అక్కడున్న స్పీకర్ తమ్మినేని సీతారాం జోష్యం చూస్తున్నారు జగన్ ప్రభుత్వం శునకానందం పొందుతుంది. ఇది అంతా ప్రజలు గమనిస్తున్నారు. ప్రజలు మిమ్మల్ని ఇంత ఘోరంగా ఓడించినా మీకు సిగ్గు రావడం లేదు. ఇప్పటికైనా మీరు మారి ప్రజలు ఏమి కోరుకున్నారు. వాళ్లకు ఏమీ చేయాలని ఆలోచిస్తే మేము కూడా మీకు సహకరిస్తాం అంతే కానీ మీరు నియంతగా ప్రవర్తిస్తాం అంతేకానీ మీరు నియంతలా ప్రవర్తిస్తే మేము చూస్తూ ఊరుకోమన్నారు. కార్యక్రమంలో సిటీ యువజన విభాగం అధ్యక్షుడు మేకల వెంకటేష్, డివిజన్ ఇన్‌ఛార్జిలు పఠాన్ ఖాజాపీర్, శ్రీనివాసులు, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

## మసీదు వీధిలో నూతన బోరుకు డ్రిల్లింగ్

పీలేరు, మార్చి 22 ప్రభాతవార్త:



స్థానిక పంచాయతీ పరిధిలోని గుల్షసమద్ మసీదు వీధిలో బుధవారం నూతన బోరు డ్రిల్లింగ్ పనులు బుధవారం ప్రారంభించినట్టు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా తెలిపారు. ఉపవాసాలు ప్రారంభం కానుండటంతో నీటి సమస్య లేకుం డా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉదయ్, లావణ్య, నరేష్, ఆనంద, షాకీర్, ఉబేదుల్లా, దాదావలి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి మంజూరు చేయాలి

### వైఎస్సార్‌సీపీ నాయకులు బావాజి

కలికిరి, మార్చి 22ప్రభాతవార్త:



కలికిరి మండల పరిధిలో వివిధ రకాల కారణాలతో మరణించిన ఫణికాంత్, ఫజుల్లా, జహంగీర్, సాద్, అబ్దుల్ రహిమాన్‌లు వివిధ కారణాలతో మరణించారని వారి కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు సీఎం సహాయనిధి నుంచి సీఎం రిలీఫ్ ఫండ్‌తో పాటు జగనన్న పథకంలో ఇళ్లు మంజూరు చేయాలని కలికిరి మండల ఎంపీపీ నూర్జహాన్ ఆధ్వర్యంలో వైసీపీ యువనాయకులు బావాజీ బుధవారం రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి తిరుపతిలో తన నివాసం లో అందజేసి నట్లు బావాజీ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వైసీపీ కార్యకర్తలు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకోసం అహర్నిశలు కషి చేస్తున్నామని ఎంపీ మిథున్‌రెడ్డి ఆదేశాలతో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారంతో మండల పరిధిలో ఇప్పటికే వివిధ రకాల అభివద్ధి కార్యక్రమాలు జరుగు తున్నాయని వాటిని ఉత్తేజపరిచేందుకు మరెన్ని పథకాలు మంజూరు చేసేందుకు కషిచేస్తు_న్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల వైసీపీ కార్యకర్తలు నాయకులు, పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## ముగ్గురిపై దాడికేసు నమోదు

మదనపల్లెక్రైం, మార్చి 22 ప్రభాతవార్త:

ముగ్గురిపై దాడి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు మదనపల్లె రూరల్ నక్కదిన్నె తాండాకు చెందిన బాబునాయక్ ఇంటిస్థలం విషయమై ఇదే ప్రాంతానికి చెందిన హనుమంతు నాయక్, రెడ్డెప్పనాయక్, హేమవతీలు గొడవపడి కొట్టారు. వీరి దాడిలో బాబు నాయక్ తీవ్రంగా గాయపడడంతో కుటుంబసభ్యులు అయనను ప్రభు త్వాసుపత్రికి తరలించారు. దీంతో బాధితుడు పిర్యాదు చేయడంతో బుధ వారం ముగ్గురిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## వీరభద్రాలయంలో పంచాంగ శ్రవణం

రాయచోటి రూరల్, మార్చి 22, ప్రభాతవార్త:



తెలుగు సంవత్సరాది ఉగాది పండగ సందర్భంగా రాయచోటి పట్టణంలోని దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవస్థానంలో శోభకృత్ నామ సంవత్సర పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా కైపా సురేంద్ర బాబు శర్మ తెలుగు సంవత్సరాలు జరగబోయే శుభ అశుభ ఫలితాలపై పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం ఆలయ ఛైర్మన్ పోలంరెడ్డి విజయ, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ దశరథరామిరెడ్డి, ఆలయ ఈఓ డీవీ రమణారెడ్డి, పాలక మండలి సభ్యులు రత్నశేఖర్‌రెడ్డి, నాగ భూషణం, సురేష్‌కుమార్, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జునల ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి వివిధ రకాల పూలతో పట్టువస్త్రాలతో అలంక రించి ఉగాది పండగ ఉత్సవాలను నిర్వహించారు. పట్టణంలోని ఎస్ఎస్ కాలనీలో గల షిరిడీ సాయినాథ ఆలయంలో చెక్‌పోస్టు శివాలయంలో, పాత రాయిచెట్లోని ప్రాచీన అగస్త్యేశ్వర స్వామి ఆలయం చెన్నముక్కపల్లె సమీపంలోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, కొత్తపేట రామాలయం ప్రాంతాల్లో ఆలయ నిర్వాహకులు పంచాంగ శ్రవణం చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అపస్ యూనియన్ ఆధ్వర్యంలో కొత్తపేట రామాలయం సమీపంలో భక్తులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 21, ప్రభాతవార్త



ఆర్యవైశ్య మండల సంఘం ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్నందు బుధవారం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు దొంతు ఓబులేసు, కార్యదర్శి చుండూరు ఉపేంద్ర, గౌరవాధ్యక్షుడు గరిసా ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ విశ్వనాథ వెంకట సుబ్బయ్య సభ్యులు మేడ వెంకటేశ్వర్లు, సుబ్బరామయ్య, బాలాజీ పాల్గొన్నారు.

## ఏరువాక షార్ట్‌ఫిలిం పోస్టరు ఆవిష్కరణ

ప్రొద్దుటూరు మార్చి 21, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామ యువత ఏరువాక అనే సందేశాత్మక షార్ట్ ఫిలిం పోస్టర్ ను రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బుధవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత వ్యవసాయంపై దృష్టి పెట్టి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంచి కథనంతో షార్ట్ ఫిలిం నిర్మించడం అభినంద నీయమన్నారు ఉగాది పర్వదినాన తన చేతుల మీదుగా పోస్టర్ను ఆవిష్కరించడం సంతోషకరమన్నారు నేటి యువత ఇలాంటి ఆలోచనలతో చిత్రీకరించిన సందే శాత్మక చిత్రాలను ప్రజలు ఆదరించి ప్రోత్సహించాలని కోరారు ఈ చిత్రానికి ప్రొద్దుటూరుకు చెందిన సదా వంశీ దర్శకత్వం వహించా రన్నారు. ఎవుమ్ జగత్ అనే షార్ట్ ఫిలిం ప్రజల మన్ననలు పొందిందని ఓటీపీ లో కూడా విడుదల జరిగిందన్నారు కార్యక్రమంలో ప్రొద్దుటూరు యువత పాల్గొన్నారు.

## ఉగాది పచ్చడి పంపిణీ

ప్రొద్దుటూరు మార్చి 21, ప్రభాతవార్త



శోభాకృతం నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా కీర్తన సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక శివాలయం కూడలి నందు రక్త గ్రూప్ నిర్ధారణ మరియు ఉచిత ఉగాది పచ్చడి పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శోభకృతు నామ సంవత్సరం అందరికీ మేలు జరాలని తీపి కారం పులుపు చేదు కలయికతో తయారుచేసిన ఉగాది పచ్చడి పంపిణీ చేశామన్నారు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి వారి సహకారంతో రక్త గ్రూపు నిర్ధారణ కార్యక్రమం నిర్వహించామన్నారు సహకరించిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు నెట్ బ్యాంకింగ్ కవితకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు శంకరాచారి మాధవ శివ కృష్ణ రవి కీర్తన సేవా సమితి సభ్యులు శ్రీకాంత్ రాజు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు

కలికిరి, మార్చి 22 ప్రభాతవార్త :

కలికిరి–కలకడ రోడ్డు మార్గంలోని పాలెం కురవపల్లె క్రాస్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మేడికుర్తి పంచాయితీ సన్యాసివారిపల్లెకు చెందిన ఎసానుల్లా(35) బలమైన గాయాలు తగిలాయి. కలికిరి నుంచి ద్విచక్రవాహనంలో బయలుదేరిన యసానుల్లాను వెనుకవైపు నుంచి పల్లవోలు పంచాయితీకి చెందిన శేఖర్ తన ద్విచక్రవాహనంతో వేగంగా వచ్చి ఢీ కొట్టడం జరిగింది. దీంతో యసానుల్లాకు తలపై బలమైన రక్తగాయాలు అయ్యాయి. స్థానికులు గమనించి 108లో చికిత్సల నిమిత్తం కలికిరి ప్రభుత్వాసుపత్రికి పంపడం జరిగింది. స్థానికులు సమాచారం ఇచ్చిన వెంటనే 108 అంబులెన్స్ పైలెట్ వెంకటస్వామి, చంద్రబాబులు సకాలంలో స్పందించి క్షతగాత్రున్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయడంతో ప్రాణాపాయం తప్పింది. దీంతో 108సేవలపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## పంచాంగ శ్రవణ పఠనం..

జమ్మలమడుగు, మార్చి 22, ప్రభాతవార్త:



శ్రీ శోభకృత్‌నామ సంవత్సర పంచాంగ శ్రవణపఠనం నంద్యాల నాగరాజు శర్మచే బుధవారం ఉదయం 10.30 గంటలకు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనం నందు గౌరవాధ్యక్షులు పొన్నారి దస్తగిరి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి వేదయుక్తంగా పూజలు ఆరంభించి పంచాంగ పఠనం గావించు రాశిఫలంను వినిపించారు. కార్యక్రమంలో అధ్యక్షులు దేవదానం, కార్యదర్శి రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, రాజేశ్వరరెడ్డి, రామ చంద్రుడు, పార్థసారథి, హుసేని, పలువురు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 22, ప్రభాతవార్త:



తెలుగు వారి సాంప్రదాయ పండగ ఉగాది. ఈ ఉగాది పండగ ప్రత్యేక తెలుగు సంవత్సరం మొదలు వస్తుంది. శోభకృత్ నామ సంవత్సరం ఈ ఏడాది మండల వ్యాప్తంగా ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్న, పెద్ద, ఆడ పడుచులు అమ్మవారి పుట్టినిళ్లకు వచ్చి పసుపు కుంకాలతో తీసుకొని ఉగాది సంబరాలు జరుపుకున్నారు. షడ్రుచులు కారం, వగరు, తీపి, పులుపు, ఉప్పు, చేదు ఈ రుచులు ప్రతి ఇంటిలోనూ స్వామికి నైవేద్యంగా ప్రసాదాలుగా సమర్పిస్తారు. ప్రతి ఒక్క తెలుగు వారు ఈ తెలుగు నామ సంవత్సరం ఉగాది వేడు కలు ఘనంగా నిర్వహించారు. శివాలయం గంగమ్మ జాతరలోని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు.

## నేడు జేసీతో సమావేశం

లక్కిరెడ్డిపల్లె, మార్చి 22, ప్రభాతవార్త:

రాయచోటి – వేంపల్లె జాతీయ రహదారి ఏర్పాటుకు పనులు జరుగుతున్న విషయం విధితమే. అయితే వేంపల్లె నుంచి రాయచోటికి రహదారి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. లక్కిరెడ్డిపల్లె టౌన్ రోడ్డుకు ఇరుపక్కల ఇళ్లు కోల్పోయే వారితో నేడు అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ తమీం అన్సారియా బాధితులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు నరసింహులు తెలిపారు. కావునా రోడ్డుకు ఇరువైపులా ఇళ్లు కోల్పోయే వారు వారి సమస్యలు జేసీతో చెప్పుకోవచ్చని తెలిపారు.

## పేదలకు రంజాన్ తోఫా పంపిణీ

కమలాపురం, మార్చి 22, ప్రభాతవార్త:



కమలాపురం పట్టణంలోని బీడీ కాలనీ, 12, 13 వార్డుల్లో 175 మంది పేదలకు జమాతే హింద్ ఆల్ ఇండియా వారి సహకారంతో ఖురాన్, నిత్యా వసర సరుకులతో కూడిన రంజాన్ తోఫాను 12వ వార్డు కౌన్సిలర్ బాబుల్, తెదేపా నాయకులు, ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాషాలు పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం నాయకులు సిరాజుద్దీన్, ఇమాంలు పాల్గొన్నారు.

## శోభాయ మానం శోభాకృత్ నామ సంవత్సరం

### గడ్డమనుగు తేజస్వీకర్మ



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త :

స్వస్తిశ్రీ శోభకృతానామ సంవత్సర ఉగాది పర్వదిన శుభ సందర్భముగా "శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానము" అమ్మవారిశాలలో "పురాణ రత్నాకర" "జ్యోతిష, భాస్కర" శ్రీ మాన్ గడ్డమణుగు తేజస్విశర్మ పంచాంగ వినిపించారు. వర్ధమాన గాయని గాయకులు సాయి చరణ్ మరియు శ్రీ లలితా భక్తి పాటలు అలపించారు. ఈ సందర్భంగా శ్రీ గడ్డమనుగు తేజస్వి శర్మ మాట్లాడుతూ పంచాంగం ప్రకారము ఈ తెలుగు సంవత్సరంలో అధిక వర్షాలు, అధిక ఎండలు, అధిక చలి ఉంటాయన్నారు. అలాగేఅన్ని రకాల వస్తువుల ధరలు పెరుగుతాయని,వ్యాధులు కూడా అధికంగా ప్రబులుతాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహన్ రావ్, ఉపాధ్యక్షుడు జొన్నలగట్ల రవి, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, మురికి సుబ్రహ్మణ్యం, పలువురు ఆర్యవైశ్యులు మహిళలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ

నందలూరు, మార్చి 22 ప్రభాతవార్త



శోభకృత్‌నామ తెలుగు సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా లయన్స్ క్లబ్ రీజనల్ కోఆర్డినేటర్ మన్నెం రామ్మోహన్ అధ్యక్షతన నాగిరెడ్డిపల్లె గ్రామ పంచాయతి, నందలూరు గ్రామ పంచాయతి కార్యాలయాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య మహిళా కార్మికులకు బుధవారం అర్అండ్‌బి బంగ్లాలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా లయన్స్‌క్లబ్ రీజనల్ ఛైర్మన్ అబ్దుల్లా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందలూరు లయన్స్‌క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేయడమే గాకుండా స్వచ్ఛంద సేవా భావంగుల వారికి ఒక ప్రేరణగా నిలవడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని, సమాజానికి తమవంతు సేవ చేయటానికి ముందుకు రావాలన్నారు. ఆ దిశగా దాతల ఆలోచన సరళి ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ నూతన సభ్యులుగా సేవలందించుటకు ముందుకు వచ్చిన డాక్టర్ జయభాస్కర్‌రావు, నాయనపల్లి అనుదీప్‌ని సాదరంగా ఆహ్వానించి పిన్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇటీవల నందలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నాలుగోసారి ఎన్నికైన దాసరి నరసింహులు, సెక్రటరి గొబ్బిళ్ల సుబ్బరామయ్య, జాయింట్ సెక్రటి నాయనపల్లి అనుదీప్, ఉపాధ్యక్షుడిగా షేక్ మహ్మద్ అలీని సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కుర్రా మణియాదవ్, చీఫ్ కన్సల్టెంట్ సౌత్‌సెంట్రల్ రైల్వే డాక్టర్ జయభాస్కర్‌రావు, వాకర్స్‌క్లబ్ ప్రెసిడెంట్ గురుప్రసాద్, కార్యదర్శి రాము, రాజాచారి, వెంకటయ్య, సునీల్‌రెడ్డి, హరిప్రసాద్, చంద్ర, మేస్త్రీశంకర్, జుల్ఫీకర్, రవి శంకర్, వెంకటేశ్, ఆంజనేయులు, పెంచలయ్య, వెంకటేశ్, నవాబ్‌జాన్ పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మంచాలమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం

నందలూరు, మార్చి 22 ప్రభాతవార్త



మండలంలోని ఆడపూరు గ్రామంలో వెలసిన శ్రీ మంచాలమ్మతల్లి ఆలయంలో అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. రెండు రోజుల పాటు ఈ ఉత్సవాలు ఉంటాయని కమిటీ సభ్యులు నాగిరెడ్డి సురేంద్రరెడ్డి, ఎం.వెంకటరత్నంనాయుడు, ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్.భాస్కర్‌రెడ్డి, నారపురెడ్డి వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఉగాది పర్వదినాన శ్రీమంచాలమ్మ తల్లికి కుంకుమార్చన, అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేడా విజయ శేఖర్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు, ప్రజలకు తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. నేడు ప్రత్యేక పూజలతో పాటు భక్తులకు అన్నదానం ఉంటుందన్నారు. మధ్యాహ్నం బండలాగుడు పోటీలు, అనేక సాంస్కృతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

## చీటింగ్, ఫోర్జరి కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

### ఫోర్జరి డాక్యుమెంట్లతో మోసం

రాజంపేట అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త

వారిపేరుతో ఆస్తి ఉండదు.. భూములు ఉండవు... కాని అన్నీ ఉన్నట్లు రికార్డులు పుట్టిస్తారు. ఫోర్జరి డాక్యుమెంట్‌లు సృష్టిస్తారు. ఇప్పటికే పలు కేసుల్లో నిందితులైన ఈ ముఠా తాజాగా అమాయకులను మోసం చేసి 31 లక్షలు దండుకొన్న కేసుకు సంబంధించి మన్నూరు పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం నందలూరు మండలం అరవపల్లెకు చెందిన తోటకుమార్, విలేకరి అంటూ తిరిగే కర్నాటం అనిల్‌కుమార్‌ను మన్నూరు ఎస్ఐ బత్సవత్సలం అరెస్ట్ చేశారు. నందలూరు మండలం మందరం గొల్లపల్లెకు చెందిన సంపతి సగలమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పైన పేర్కొన్న ఇద్దరు నిందితులతో పాటు ఆకపాడుకు చెందిన చెవ్వు అశోక్ కుమార్‌రెడ్డి మరికొందరు కలిసి పక్కా ప్రణాళికతో కు ట్రపన్ని ఫోర్జరి డాక్యుమెంట్‌లు తయారు చేసి వాటికి లింక్ డాక్యుమెంట్‌లు సృష్టించి మార్కెట్ వ్యాల్యూ కంటే తక్కువగా ఆస్తి వస్తుందని ఆశ చూపి 31 లక్షలు తీసుకొని మోసం చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గతంలో మన్నూరులో ఇదేవిధంగా ఫోర్జరి డాక్యుమెంట్లతో కర్నాటం అనిల్‌కుమార్, చెవ్వు అశోక్‌కుమార్‌లపై కేసు నమోదైంది.

## హనుమంతరావుకు ఉగాది సత్కారం

కడప వైద్యవిభాగం, మార్చి 22, ప్రభాతవార్త:



తొలి తెలుగు సంవత్సర పండగ ఉగాది అని ప్రముఖ సీనియర్ వైద్యులు ఎంఎం హౌస్ పటేల్ అధినేత డా.ఎస్.మహబూబ్‌పీర్ అన్నారు. బుధవారం ఉగాది పండగ (శోభకృతునామ సంవత్సర) సందర్భంగా రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత మొల్ల సాహితీ పీఠాధినేత గానుగపెంట హనుమంతరావుకు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డా.మహబూబ్‌పీర్ మాట్లాడుతూ హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా ఎన్నో విద్యార్థులను వారి రూపురేఖలను మార్చి ఎంతో ఉత్పత్తులను తయారు చేసిన హనుమంతరావు తొలి మహిళ కవయిత్రి అయిన మొల్లను ప్రజలకు తెలియజేసిన మంచి మనిషి హనుమంతరావు అన్నారు. ఈ నూతన సంవత్సర ఉగాది పండగతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కీల్లు, నరాల, ఎముకల డా.ఎస్.ఎం.అబిద్, రాయల్ కరీం సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరీముల్లా, జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు చెంచిరెడ్డి, శేషారెడ్డి, ఆరీఫ్, ఏవో షరీఫ్, కరీంబాబా, బాబు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపితే కేసు : సిఐ

రైల్వేకోడూరు రూరల్, మార్చి 22 ప్రభాతవార్త

మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని రైల్వేకోడూరు సిఐ ఎస్.విశ్వనాథ్ రెడ్డి అన్నారు. ఆయన స్థానిక పోలీ సుస్టేషన్‌లో మాట్లాడుతూ వాహన దారులు ఉగాది పండుగను పుర స్క రించుకొని మద్యం తాగి వాహనా లను నడపవద్దని ఆయన అన్నారు. వాహనదారులు పోలీసుల నిబంధన లను పాటించాలని జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు డిఎస్‌పి పర్యవేక్షణలో ఈ కార్యక్రమా లను చేపడుతున్నామని అన్నారు. వాహనదారులు ఎప్పుడు వాహన పత్రాలను కూడా తమవద్దే ఉంచుకొని పోలీసుల నిబంధనలు అతిక్రమించకుండా వాహన దారులు కృషి చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు మోహన్ కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, వస్త్రాలు వితరణ



నిరుపేదలకు నిత్యావసర సరుకులు, వస్త్రాలు వితరణ చేస్తున్న దృశ్యం.

బద్వేలు రూరల్, మార్చి 22 ప్రభాతవార్త :

స్థానిక ఫాతిమా మసీదులో రంజాన్ మాసం, ఉగాదిని పురస్కరించుకొని కుల, మతాలకు అతీతంగా సుమారు 150 కుటుంబాలకు 25 కిలోల బియ్యంతో పాటు, నిత్యావసర వస్తువులు, వస్త్రాలను పంపిణీ చేయడం జరిగిందని మాస్ కమిటీ అధ్యక్షులు, ఏపి టూరిజం డైరెక్టర్ అల్లా బకాష్, మహబూబ్ బాష, మాస్ కమిటీ కార్యదర్శి సరిటాల మౌలాలి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లీంలు ఈ మాసంలో ఉపవాసం ఉండుటకు వీలుగా మరియు పలువురికి తమ ఆకలి తీర్చే విధంగా బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు, వస్త్రాలు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. అంతే కాకుండా గత 2 సంవత్సరాల నుండి ప్రతి నెలా కొంత మంది నిరుపేదలకు నిత్యావసర వస్తువులతో పాటు బియ్యాన్ని కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ఇక మీదట కూడా ప్రతి నెలా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలకు మాస్ కమిటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలియజేశారు. ఎవరైనా కమిటీని ఆశ్రయించిన వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ కరిముల్లా, జేసిబి ఖాదర్ బాష, 13వ వార్డు ఇన్‌ఛార్జ్ షఫి, సి.ఎం.హుస్సేన్, హాఫిజ్ సలీంతో పాటు కమిటీ సభ్యులు

## గరుగు పల్లె ఆంజనేయ స్వామిని దర్శించుకున్న సుగవాసి ప్రసాద్‌బాబు



రాయచోటి, మార్చి 22 ప్రభాతవార్త:

రాయచోటి నియోజకవర్గం రాయచోటి మండలం పెమ్మాడపల్లి గ్రామం గరుగుపల్లెలో శ్రీ అభయ ఆంజనేయ స్వామిని టిటిడి పాల కమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు దర్శించారు. బుధవారం శ్రీ ఆంజనేయ స్వామి తిరుణాల 15వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు మాజీ టిటిడి పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసాద్‌బాబు విచ్చేసిన సందర్భంగా పెమ్మాడపల్లె గ్రామ ప్రజలు, ప్రసాద్‌బాబు రాక సందర్భంగా బ్యాండు మేళాలతో బాణా సంచాలు పేలుస్తూ ఘనస్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి గజమాల వేసి శాలువకప్పి సన్మానం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెమ్మాడపల్లె గ్రామ సర్పంచ్ పల్లపు వాసు, బసయ్య, పెమ్మాడపల్లె తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ఒర్సు నాగేశ్వర, తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లపు నాగేంద్రబాబు, ఒర్సు విజయ్‌కుమార్, కోటకొండ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శోభకృత్ నామ సంవత్సరం ఆనందాన్ని నింపాలి

**పలువురు నాయకులను సత్కరించిన మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్**



మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మెన్ ప్రసాద్ కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న మాలేపాటి సునీల్ కుమార్. రాచపూడి సాయికృష్ణను సత్కరిస్తున్న ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు.

బద్వేలు అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త :

శోభకృత్ నామ సంవత్సరం ఉగాది పండుగ ప్రజలందరిలో ఆనందాన్ని నింపాలని మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మాలేపాటి సునీల్ కుమార్, మాలేపాటి సురేంద్ర కుమార్ అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని బుధవారం అడా చైర్మెన్ సింగసాని గురుమోహన్, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మెన్ కనమర్లపూటి ప్రసాద్, సతీమణి శ్రీదేవి మరియు మున్సిపల్ వైస్ చైర్మెన్ రాచపూడి సాయికృష్ణతో పాటు పలువురు నాయకులను, అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి స్వీట్ బాక్సు అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలుగు సంవత్సరాది ఉగాది సకల శుభాలకు నాంది అన్నారు. ఈ ఉగాది పండుగ పురస్కరించుకొని ప్రజలందరూ కలియుగ వైకుంఠ దైవం వెంకటేశ్వర స్వామి, వాసవీ మాత అమ్మవారి కరుణ కటాక్షాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు పలువురికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు బైసాని కార్తీక్, మునగా గోవిందుతో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజా, పబ్బతి బ్రదర్స్, సత్యనారాయణ, హజరత్‌తో పాటు మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం సెక్రటరి ఉరిమి శ్రీనివాసులు, మాజీ కమిటీ సభ్యులు దిందుకుర్తి సుబ్బరాయుడు, చిన్ని నరసింహ, భూపాలం నాగరాజారావు, మాలేపాటి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు అడా చైర్మెన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ వైస్ చైర్మెన్ సాయికృష్ణతో పాటు పలువురు నాయకులను కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

## అయ్యప్ప స్వామి గుడి నమూనాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ



అయ్యప్ప స్వామి దేవాలయ నమూనాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ డి.సి.గోవింద రెడ్డి.

బద్వేలు అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త :

పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా తిరుపతి సబతి వారు అందించిన గుడి నూతన నిర్మాణ నమూనాను ఉగాది పర్వదిన సందర్భంగా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి చేతుల మీదుగా పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు రాగిమాను ప్రతాప్ కుమార్, మునెయ్య, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల కోర్కెలు తీర్చే శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ పనులను చేపట్టడం ఎంతో హర్షించదగ్గ విషయం అని, దేవాలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉంటుందని రాగిమాను ప్రతాప్ కుమార్ పలువురికి ప్రత్యేక కృతజ్ఞతలతో పాటు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజగోపాల్ రెడ్డి, అడా చైర్మెన్ గురుమోహన్, కన్వీనర్ యద్దారెడ్డి, పంగా చెన్నకృష్ణారెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీతో పాటు పలువురు నాయకులను రాగిమాను ప్రతాప్ కుమార్ శాలువా, పూలమాలలతో సత్కరించారు.

## కోదండరామాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు



ఒంటిమిట్ట, మార్చి 22 ప్రభాతవార్త:

స్థానిక కోదండరామాయంలో బుధవారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువజామునే మూలవిరాట్‌లకు అభిషేక ం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా ఆలంకరించి ఆలయ మద్య మంటపంలో ఆశీనులను చేశారు. ఈసందర్భంగా ఆలయ ఆస్థాన పురోహితులు ఏలేశ్వరం గురుస్వామి పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. శోభకృత్‌నామ సంవత్సరంలో ఆందరికి మంచి జరగాలని ఆర్చకులు స్వామి వారి కి పూజలు నిర్వహించారు.సాయంత్రం సీతారామ లక్ష్మణులకు గ్రామ పురవీదుల్లో గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోడిప్యూటీ ఈవో నటేష్‌బాబు,సూపరింటెండెంట్ వెంకటేశయ్య, ఆర్చకులు వీణరాఘవాచార్యులు,మనోజ్‌కుమార్,రఘు సిబ్బంది ప్రవీణ్‌కుమార్, విజిలేన్స్ ఆధికారి గంగులయ్య ఆలయ ఆధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మంచాలమ్మ జాతర

రామాపురం, మార్చి 22ప్రభాతవార్త:

మండలంలోని రాచపల్లి పంచాయతీ గంగనేరులో వెలసిన శ్రీ మంచాలమ్మ జాతర గురువారం, శుక్రవారం జరుగుతుందని కార్యనిర్వాహకులు తెలిపారు. ఈ జాతర ప్రతి ఏడాది చైత్రమాసం మొదటి రోజున ఈ ఇతర జరుగుతుందన్నారు. ఈ జాతరకు మండలం నుండే కాకుండా ఇతర మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారన్నారు. మంచాలమ్మ తల్లి పుట్టిల్లు కోవూరు వాండ్లపల్లి నుంచి రాత్రి ఊరేగింపుగా గ్రామంలో ఆలయానికి బయల్దేరేటప్పుడు నుంచి అమ్మవారికి బోనాలు సమర్పించుకుంటారు. గురువారం ఉదయానికి అమ్మవారు ఆలయానికి చేరుకుంటారు. పిల్లలు లేనివారు ఉదయాన్నే అమ్మవారి ఆలయం వద్ద ముక్కుపడతారు. ఉదయం నుంచి అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రివేళలో చాందిని బండ్లు పలు రకాల సాంస్కృతి కార్యక్రమాలు, చెక్కభజనలో నిర్వహిస్తారు. శుక్రవారం ఉదయాన్నే ప్రసాదాలతో ముగింపు జరుగుతాయి. ఈ జాతరకు రాయచోటి నుంచి ప్రత్యేక ఆర్టీసి బస్సులు నడుపుతారు. ప్రయాణిలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కార్యనిర్వాహకులు తెలిపారు.

## శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రాలయంలో పంచాంగ శ్రవణం

రాయచోటి, మార్చి 22ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని దక్షిణ కాశిగా పేరు అందిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు శ్రీ శోభకృత్ నామ సంవత్సర సందర్భంగా దేవస్థానం నందు పంచాంగ శ్రవణం చేశారు. ఈ కైపా సురేంద్రబాబు శర్మ ఈ పంచాంగ శ్రవణం కార్యక్రమంలో ఆలయం చైర్మెన్ పోలంరెడ్డి విజయ, మున్సిపల్ వైస్ చైర్మెన్ పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డి, పాలక మండలి సభ్యులు రత్నశేఖర్‌రెడ్డి, నాగభూషణం, సురేష్‌కుమార్, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున, కన్నడ భక్తులు, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నల్లగంగమ్మ తల్లి ఆలయంలో ఘనంగా ఉగాది వేడుకలు



సంబేపల్లి, మార్చి 22ప్రభాతవార్త:

మండల పరిధిలో వెలిసిన శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయంలో ఆలయ నిర్మాణకర్త, ధర్మకర్త మండలి చైర్మెన్ మునగా మురళీ స్వామి, ఈవో కొండారెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలును ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పంచాంగ శ్రవణం నిర్వహించారు. వేకువ జాము నుంచే చుట్టుపక్కల నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి అమ్మవారికి కాయకర్పూరం సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులుకు తీర్థప్రసాదాలు, ఉగాది పచ్చడి అందచేశారు. ఆలయ అర్చకులు వెంకటశేషయ్య స్వామిని భక్తులు దుశాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వి.వి. ప్రతాప్‌రెడ్డి, రాయచోటి కోర్టు పర్యవేక్షకులు చెన్నకేశవులు, ఎపిఎస్ పీడిసిఎల్ ఏఈ నరేంద్రరెడ్డి, కమిటీ సభ్యులు గడికోట చంద్రశేఖర్‌రెడ్డి, అనంత చలపతి, భూషణం, గిరిజ, నూకల పాపులమ్మ, ఆలూరి శ్రీదేవి, తముకు సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా ఉగాది సంబరాలు

**పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు - పంచాంగ శ్రవణం**



చిట్వేలి, మార్చి 22 ప్రభాతవార్త

తెలుగు నూతన సంవత్సరం ఉగాది వేడుకలను మండల వ్యాప్తంగా ప్రజలంతా ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట తీపి, వగరు, పులుపు, కారం, చేదు, ఉప్పు తదితర షడ్రుచుల సమ్మేళనంతో ఉగాది పచ్చడిని ప్రత్యేకంగా తయారు చేసి తమ పిల్లలకు వాటి విశిష్టతను గురించి పెద్దలు తెలియపరిచారు. శోభకృత్ నామ శుభదినాన తమ ఇష్ట దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు జరిపించి సంవత్సరమంతా శుభం కలగాలని ప్రజలు కోరుకున్నారు. సాయంత్రం సమయంలో తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం, పానకాలను పంచిపెట్టారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో తమ గ్రామ అర్చకులు ఉదయం గ్రామ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి పంచాంగ శ్రవణం చదివి వినిపించి ఉగాది పచ్చడి తదితర అంశాల గురించి భక్తులకు తెలియపరిచారు. కాగాది గ్రామం శ్రీరాములవారి దేవస్థానంలో సతీష్‌శర్మ, సురేంద్రశర్మలు, గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, రామాలయ నిర్మాణ దాత పెద్దంగారి జయరామయ్య తన కుటుంబీకులు చంద్రశేఖర్, వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, బండారు గుండయ్య, సుధీర్‌రెడ్డి, గణేష్, శివ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## 30 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



పోరుమామిళ్ళ రూరల్, మార్చి 22 ప్రభాతవార్త:

కాశినాయన మండలం సావిశెట్టిపల్లి గ్రామంలో వైసిపి నాయకుడు సచివాలయ కన్వీనర్ ఎల్లిచర్ల నాగసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డితో పాటు 30 కుటుంబాలు బుధవారం తెలుగుదేశం నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వీరిని ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి వైఎస్సార్ సిపి కండువ కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. వీరు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలననచ్చి వైఎస్సార్ సిపి పార్టీలోకి రావడం జరిగిందని మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి, వరుణ్‌స్కూల్ కరస్పాం డెంట్, వైసిపి నాయకులు సుదర్శన్‌రెడ్డి, నరసింహారెడ్డి, చిత్త రవిప్రకాష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి, కొండారెడ్డి, నాగేష్ రెడ్డి, బాలగురివిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ముత్యాల ప్రసాదరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘనంగా ఉగాది వేడుకలు

**బంగారు చీరలో వాసవిమాత ప్రత్యేక అలంకరణ**



రాజంపేట అమ్మవారిశాలలో పసిడి చీరలో వాసవిమాత అయ్యప్ప ఆలయంలో పూజలు అందుకొన్న వినాయకుడు, మణికంఠుడు, సుబ్రమణ్యంస్వామి

రాజంపేట అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త

రాజంపేట పట్టణంలో బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాలు కిక్కిరిశాయి. భక్తులతో ఆలయాలు పోటెత్తాయి. స్థానిక అమ్మవారి శాలలో వాసవిమాతను బంగారు చీరతో ప్రత్యేకంగా అలంకరించారు. యేదాదిలోనే ప్రత్యేకంగా పసిడి చీరతో అమ్మవారిని అలంకరించడం సాంప్రదాయంగా వస్తోంది. అందులో భాగంగానే శోభకృత నామసంవత్సర ఉగాదిని పురస్కరించుకొని అర్చకులు ప్రత్యేకంగా బంగారు ఆభరణాలతో పసిడి చీరతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉగాది పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గ్రంధే సత్యం, మాజీ చైర్మన్ పాల ప్రకాష్, పెండూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయంలో హరిహరసుతుడు అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాభిషేకాలను నిర్వహించారు. అష్టోత్తర పఠన చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి సత్య,పాలప్రకాష్, రమేష్, వెంకటసుబ్బయ్య, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరు పట్టణంలో మార్కెట్ పన్ను లేదు అంతా ఉచితమే ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, మార్చి 22 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న చిన్న వ్యాపారులు, తోపుడు బండ్లతో పాటు బజారులో వర్తక వ్యాపారులకు మార్కెట్ పన్ను లేదని, అది అంతయు రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సహకారంతో వారికి మద్ధతుగా దాదాపు 29 లక్షలు ఏకదాటిగా మార్కెట్‌కు కట్టివేసినట్లు రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. రైల్వేకోడూరులో వ్యాపారులు ఎవరైనా ఎటువంటి రుసుంను చెల్లించకుండా యదేచ్చగా వ్యాపారాలు చేసుకోవచ్చునని ఆయన అన్నారు. మొదటి నుండి వ్యాపారులకు అందుబాటుగా ఉంట ఊ ప్రజాప్రతినిధులు వారి కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఈ రుసుంను రద్దు చేయడం పట్ల రైల్వేకోడూరు పట్టణంలోని ప్రముఖులు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా త్వరలోనే ఎంపి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిని ఘనంగా సన్మానించనున్నట్లు వ్యాపారులు పేర్కొన్నారు. చరిత్రలో ఉగాదికి బహుమతిగా వర్తక వ్యాపారులకు ఈ ప్రకటన ఎంతో సంతోషాన్నిచ్చిందని వారు పేర్కొన్నారు.

## పేద మహిళలకు చీరల పంపిణీ



మహిళలకు వస్త్రాలు దానం చేస్తున్న దృశ్యం

వీరబల్లి, మార్చి 22 ప్రభాతవార్త:

మండలంలోని పంచాయతీ పుత్తా వాండ్లపల్లెకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు సిరిగిరి కుళాయిరెడ్డి కుమారుడు శ్రీనివాసులురెడ్డి మహిళలకు బుధవారం చీరలు పంపిణీ చేశారు. ఉపాధి పండుగ సందర్భంగా స్థానిక రామాలయంలో సత్యనారాయణ వ్రతం ఆచరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పేద మహిళ లకు చీరలు, జాకెట్లు, పసుపు కుంకుమ, గాజులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా హాజరైన భక్తులకు, మహిళలకు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాత శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ పేదలకు తన వంతు ఏదో విధంగా సహాయ పడాలనే ఉద్దేశ్యంతో ఈ కార్య క్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అంతేగాక ప్రతిఏటా పేద ప్రజలకు ఏదో ఒక కార్యక్రమం చేపట్టి వారికి సహాయ సహకారాలు అందించాలనే సంకల్పంతో ముందుకు రావడం జరిగిందన్నారు. ముఖ్యంగా పేదలకు ఏదైనా అత్యవసరాల నిమిత్తం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపిపి గాలివీటి రాజేంద్ర నాథ్‌రెడ్డి, వైసిపి యువ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి, పాల్గొనడం జరిగింది. వీరిచే పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు గోపినాథ్‌రెడ్డి, నాగిరెడ్డి, రవి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శోభకృతుతో శుభాలు



గాలివీడు, మార్చి 22ప్రభాతవార్త:

తెలుగు సంవత్సరాది శోభకృతు నామ సంవత్సరంతో అంతా శుభ ఫలితాలే కలుగుతాయని పేద పండితులు నాగఫిణి కిషోర్ శర్మ పేర్కొన్నారు. బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ రామాలయంలో పంచాంగ పఠనం కావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ నాయకులలో ఈ ఏడు బుధుడు రాజుగాను, శుక్రుడు మంత్రిగాను ఉండడంతో వర్షాలు సుభిక్షంగా కురిసి పంటలు సంవృద్ధిగా పండి దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డికి సన్మానం



వేంపల్లె, మార్చి 22, ప్రభాతవార్త :

పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని బుధవారం వేంపల్లె ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వడ్లకుంట రాజారావు, పులివెందుల వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యక్షుడు దొంతు సుబ్బారావులు పులివెందులలో కలిశారు. పులివెందులలోని స్వగృహంలో రామగోపాల్‌రెడ్డిని వారు కలిసి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజరు దొంతు సుమన్, ఆర్యవైశ్య యువజన సంఘం కామిశెట్టి సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల రూరల్, మార్చి 22, ప్రభాతవార్త :

పులివెందుల శిల్పారామంలో బుధవారం ఉగాది పండుగ వేడుకలు నిర్వహించారు. సాయంత్రం సందర్శకులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. సోమేపల్లె వేంకటేశ్వరశర్మచే శోభకృత్ నామ నూతన తెలుగు సంవత్సర యుగాది పంచాంగ పఠనం చేశారు. అనంతరం రాక్‌జిమ్ కార్డియో యజమాని వినయ్ సహకారంతో యువరాజ డ్యాన్సింగ్ స్కూల్ చిన్నారులే మాస్టర్ యువకిషోర్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిపాలనాధికారి సుధాకర్, స్నేహిత అమృతహస్తం సేవా సంస్థ అధ్యక్షుడు రాజుల చేతుల మీదుగా శిల్పారామంలో యుగాది క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుధాకర్ పాల్గొన్నారు.

## ఉచిత మంచినీటిని సరఫరా చేసిన హీరో రామ్‌చరణ్ అభిమానులు



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు పద్మభూషణ్ మెగాస్టార్ పవర్ స్టార్ ఫ్రెండ్స్ సేవాసమితి ఆధ్వర్యంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక గోకుల్ నగర్ నందు ఉచిత మంచినీటి సరఫరా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మెగా అభిమానులు రామారావు, జిలాన్ భాష, మణి, షరీఫ్ టైర్లు, బాబురావు, ఇమామ్, కే మధు చిరు రాయల్, చంద్రధర్, నందా మెగా శ్యామ్, రాజు, చిన్న, చెన్నారంగా, సాగర్, చోటు ప్రవీణ్, రవికుమార్, నెట్ బాష, కేశవ, సుబ్బారెడ్డి, సుబ్బరాయుడు, ఖాదర్ వల్లి, రాము, మెగా ఫ్యామిలీ అభిమానులు పాల్గొన్నారు.

## డాల్ఫిన్‌డేల్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ దినోత్సవం



డాల్ఫిన్‌డేల్ పాఠశాలలో విద్యార్థులు నృత్యం చేస్తున్న దృశ్యం

రైల్వేకోడూరు రూరల్, మార్చి 22 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని డాల్ఫిన్‌డేల్ పాఠశాలలో ఘనంగా పాఠశాల అధినేతలే పంజం సుకుమార్‌రెడ్డి, పంజం సృజని ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వేకోడూరు సిఐ ఎస్.విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్య, క్రమశిక్షణ రెండూ సమానంగా విద్యార్థులు ముఖ్యంగా స్వీకరించాలని అప్పుడే వారి బంగారు భవిష్యత్తుకు చక్కటి మార్గం ఎంచుకోవచ్చునని అన్నారు. అదేవిధంగా ప్రతియేటా పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు ఉల్లాసవంతమైన పాటలతోను, పలు క్రీడల్లో ఉత్తమ ఫలితాలను అందుకోవడం, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగిందని అన్నారు. సిఐ విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ బాల్యదశ నుంచి విద్యార్థులు చక్కటి విద్యను అందుకోవాలని, మొదట క్రమశిక్షణకు మారుపేరుగా విద్యార్థిదశ ఉండాలని, ఫలితాల్లో కూడా మెండుగా ఉండేవిధంగా పాఠశాల అధ్యాపక బృందం కృషి చేయాలని అన్నారు. మొదట విద్యార్థులకు విద్యాలయాలు దేవాలయాలుగా ఉంటాయని, వారి భవిష్యత్తు పాఠశాలలే పునాదులు అని అన్నారు. అనంతరం విద్యార్థులు వేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు అధినేతలు సుకుమార్‌రెడ్డి, సృజిని, సిఐలు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకుమార్, చెంగయ్య, విద్యార్థిని విద్యార్థులు, డాల్ఫిన్‌డేల్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట బార్ అసోసియేషన్ ఎన్నికల కౌంటింగ్‌కు హైకోర్టు బ్రేక్

**తదుపరి తీర్పు వచ్చేవరకు షీల్డుకవర్‌లో భద్రపరచాలని ఆదేశం**

**20 మందికి ఓటుహక్కు తొలగించడంపై హైకోర్టులో పిటిషన్**

రాజంపేట అర్బన్, మార్చి 22 ప్రభాతవార్త

రాజంపేట బార్‌అసోసియేషన్ ఎన్నికల్లో కీలక మలుపు చోటు చేసుకొంది. 20 మంది న్యాయవాదులు తమ ఓటుహక్కు తొలగించడంపై హైకోర్టులో మంగళవారం లంచ్‌మోషన్‌లో రిట్‌పిటిషన్(డబ్ల్యుపి.నంబరు7013/2023) దాఖలు చేశారు. ఈ రిట్‌పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఎస్.జిలాని, కెవిఎస్ నరసింహారెడ్డి, ఎన్.రెడ్డయ్య, పి.చంద్రశేఖర్‌తో పాటు మొత్తం 20 మంది హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు బార్‌అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా ఓట్లను షీల్డుకవర్‌లో భద్రపరచాలని ఎన్నికల అధికారికి హైకోర్టు సూచించింది. తదుపరి కోర్టు ఆదేశాలు వచ్చేంతవరకు కౌంటింగ్ ప్రక్రియ నిలిపివేయాలని పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి సి.మానవేంద్రరాయ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 31న ఎన్నికలు జరగనున్నాయి. హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాజంపేట బార్‌అసోసియేషన్ ఎన్నికలు చర్చణీయాంశంగా మారాయి.

## నియోజకవర్గ ప్రజలు చల్లటి దీవెనలతో ఉత్తేజంతో ఉండాలి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



పంచాంగ శ్రవణంలో ఆశీర్వచనాలు పొందుతున్న ఎమ్మెల్యే కొరముట్ల, ధ్వజారెడ్డి, సాయిలు

రైల్వేకోడూరు రూరల్, మార్చి 22 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలు చల్లటి ఉత్తేజ దీవెనలతో వర్ధిల్లాలని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం పట్టణంలోని ఉగాది పండుగను పురస్కరించుకొని పంచాంగ శ్రవణాన్ని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఉపాధ్యక్షులు ధ్వజారెడ్డి, వైస్ ఎంపిపి తోట శివసాయిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో, చల్లటి దీవెనలతో రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని చల్లంగా ఉంచాలని ఆయన ఉగాది పండుగ సందర్భంగా ప్రార్థించినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిఒక్కరు చల్లటి వాతావరణంలో వారి కుటుంబ సభ్యులు చల్లంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధిపరిచేవిధంగా నిరంతరం శ్రమిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో పూజారి పూలమాలలతో, శాలువాతో ఎమ్మెల్యే కొరముట్లను సన్మానించారు. అదేవిధంగా ధ్వజారెడ్డిని, తోట శివసాయిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు మండలానికి చెందిన సుధాకర్‌రాజు, గునిశెట్టి ప్రశాంతిరమేష్, మార్కెట్ కమిటి చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, వైఎస్‌ఆర్‌సిపి చైర్మన్ సుదర్శనరాజు, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, వైఎస్ అన్వర్‌బాషా, కరిముల్లా, బుల్లెట్ శివ, దార్ల చంద్రశేఖర్, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, బిసి మానటరింగ్‌కమిటి సభ్యులు బత్తల సుబ్రమణ్యం, వైఎస్ కరిముల్లా, భుజంగేశ్వరదేవాలయ చైర్మన్ పోకల సుబ్బరాయుడు, పోకల యోగానంద్, ఆర్‌సి సురేష్, ప్రతాప్‌రెడ్డి, రమణారెడ్డి, ఓబుల్‌రెడ్డి, వైసిపికి చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.